WWW.KALAMNIGHA.COM
కలం నిఘా
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 1 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 328 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

బీఆర్ఎస్ హత్యా రాజకీయాలపై
## రేవంత్ న్యాయ విచారణ జరిపించాలి



ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు వ్యవహారంలో కోట్ల రూపాయల అవినీతి

మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ ఆరోపణలు

2




## ఈనెల 6న తెలంగాణ కేబినేట్ భేటీ

2

ప్రజా జీవితం నుండి...
# వైసీపీ నేతల డ్రాప్ అవుట్

## రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్




- నైపుణ్యాభివృద్ధి శిక్షణశాఖకు రూ.1,228 కోట్లు
- పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
- ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
- ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
- ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
- బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
- అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు,
- వృద్ధుల సంక్షేమానికి రూ..4,332 కోట్లు
- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
- పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
- గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
- జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు

రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు
ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా
ముంబై, హైదరాబాద్‌లకు దీటుగా అమరావతి
గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం
అదో డ్రాపవుట్ ప్రభుత్వం అంటూ ఎద్దేవా
తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల

**అమరావతి ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 ..మిగతా 2లో





కాంగ్రెస్ నేతలపై
# సీఎం విసుర్లు

అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పలేని దీనస్థితి
పనిచేయని వారి పదవులు ఊడ బెరుకుతాం
రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష
కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ..మిగతా 2లో

# ఈ పాపం ఎవరిది!



విషాదాంతంగా ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఘటన
ఏ ఒక్కరూ మిగల్లేదన్న నిపుణులు
మృతదేహాలను వెలికి తీసేందుకు ప్రయత్నం

**శ్రీశైలం ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ ప్రమాదం విషాదాంతమే అయ్యింది. ఫిబ్రవరి 22వ తేదీన పైకప్పు కూలిన ఘటనలో ఎనిమిది మంది లోపలే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎనిమిది మందిని ఎలాగైనా ప్రాణాలతో బయటికి తీసుకురావాలని ప్రతి ఒక్కరు శాయాశక్తులా ప్రయత్నించిన ప్రయత్నాలన్ని విఫలమే అయ్యాయి. వారం రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యల్లో భాగంగా శు క్రవారం టీబీఎం మిషన్‌ను దక్షిణ మద్య రైల్వే నిపుణులు ప్లాస్మా గ్యాస్ కట్టర్స్‌తో కట్ చేశారు. దీంతో టన్నెల్‌లోని బురద, శిథిలాల తొలగింపు ..మిగతా 2లో

## కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు లేవు



మా నేతలకు ప్రజాస్వామ్యం ఎక్కువ
సాదా సీదా మనిషి బ్రహ్మచారిణి మీనాక్షి నటరాజన్
లేక్‌వ్యూలో మీనాక్షిని కలిసిన సీఎం

2


## మూడు రాష్ట్రాల్లో జన జీవనం అతలాకుతలం

మంచు చరియల కింద చిక్కుకున్న 57 మంది కార్మికులు

2



## రాజంపేట సబ్ జైలుకు పోసాని



రైల్వే కోడూరు ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి 9.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరపున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# కిషన్ రెడ్డికి బాధ్యతలు గుర్తుచేసిన రేవంత్

కేంద్రం మంత్రికి తొమ్మిది పేజీల బహిరంగ లేఖ
మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదనలు
తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం



**హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నా రన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతా రాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ ..మిగతా 2లో

మళ్లీ టిక్కెట్ దక్కే విధంగా...
## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడాలి

కష్టకాలంలోనూ మంచి బడ్జెట్
ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే
చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

2





## రేషన్ కార్డుల పంపిణీ వాయిదా

2



దేశరక్షణలో
## హైదరాబాద్ కీలకం

ఈత లక్ష మంది నిపుణులు విదేశాలకు వెళ్తున్నారు
దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం
గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి
ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ..మిగతా 2లో

# దళితులను విద్యకు దూరం చేసే కుట్ర






- బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి
- సమస్యల వలయంగా ప్రభుత్వ పాఠశాలలు
- డిబిఎఫ్ ఆద్వర్యంలో పాదయాత్ర
- డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్

**హసన్‌పర్తి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని,ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవాలని నాణ్యమైన, సమాన విద్యను అందించాలని, విద్య ప్రవేటికరణనకు వ్యతి రేకంగా ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) అధ్వర్యంలో పాదయాత్ర చేపట్టామని డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంచు రాజేందర్ తెలిపారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుండి మొదలైన పాదయాత్ర హసన్‌పర్తి మండల సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హసన్‌పర్తి తహసిల్దార్ కార్యాలయంకు పాదయాత్ర చేరుకొని తహసిల్దార్ చల్లా ప్రసాద్ కి విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని పాదయాత్ర బృందం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష,ఉపాధ్యక్షులు రమేష్ కుమార్,చంచు రాజేందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా విద్యా హక్కు కల్పించకపోతె దళితులు చదువుకు దూరమయ్యే వారన్నారు. మనువాద భావాజాలం వల్లనే, దళితులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది వేల పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం విద్యకు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల హామీల అమలును సక్రమంగా చట్టబద్ధంగా చిత్తశుద్ధితో అమలు చేసి నాణ్యమైన సమానమైన విద్యను అందించాలన్నారు.

24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేవలం ఏడు శాతం నిధులు కేటాయించి తమ హామీని తామే తుంగలో తొక్కిందన్నారు. రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు కొన సాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అసర్ నివేదిక ప్రకారం 5.4శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19శాతం బడులు పాడుబడ్డాయన్నారు. 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొన్నాదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95శాతం పిల్లలు డ్రాప్ అవుట్‌గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. ఒక్క జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డ్రాపౌట్ సంఖ్య 29 కి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్ర బృందానికి సామాజిక ఉద్యమకారుడు దుర్గ ప్రసాద్ సంఘిభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంచు రాజేందర్, రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు చంచు నరేష్, మేకల అనిత, మండల అధ్యక్షులు పసుల దాసు, జిల్లా నాయకులు బౌతు రాధ, గొవిందు అనిత, దోమ కొమురయ్య, 65వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్, నాయకులు అడేపు రమాదేవి, కళ, మరియ, జయ, సరళ, అయిలయ్య, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**ఉప్పల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా శ్రీ కాలభైరవ ఆలయంలో శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వరరావు, జెట్టా కిషోర్, పిల్లి నాగరాజు, అన్య బాలకృష్ణ బాషపల్లి నిరంజన్ చారి, నవీన్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం ఆస్తి పన్ను సమస్యల పరిష్కారం

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు



**ఉప్పల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఆస్తి పన్ను పరిష్కారం కోసం మార్చి నెల ప్రతి శనివారం సర్కిల్ కార్యాలయంలో పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 1, 8, 15, 22, 29 తదితర తేదీల శనివారాల్లో కార్యాలయంలో 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆస్తి పన్నుకు సంబంధించిన సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు పరిష్కారానికి వీలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, డివిజన్ ల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ది స్కూల్ లో సైన్స్ దినోత్సవం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** దేశం అభివృద్ధి చెందాలంటే శాస్త్ర సాంకేతిక రంగాలు పురోగతి సాధించాలని ది స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె.పవార్ అన్నారు. అంత ర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ది స్కూల్లో యేర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వృద్ధి చేయడానికి ఈ సైన్స్ ప్రయోగాలు ఉపయోగ పడతాయి అని అన్నారు. విద్యార్థులు సుమారు రెండు వందల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీటిలో ప్రధానంగా హైడ్రాలిక్ బ్రిడ్జి, వాటర్ పురిఫైర్, డయాలసిస్ సిస్టమ్, గుండె రక్త ప్రసరణ, డ్రిప్ ఇరిగేషన్, పొల్యూషన్ తదితర అంశాలు తల్లి దండ్రులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరునికి టీటీడీ పట్టు వస్త్రాలు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి జరగనున్న ఆది దంపతుల కల్యాణానికి టిటిడి దేవస్థానం తరపున టీటీడీ ఈవో జే.శ్యామలరావు శ్రీకాళహస్తీశ్వరుణికి పట్టువస్త్రాలు అందజేశారు. పట్టు వస్త్రాలను ఈవో బాపిరెడ్డి వేదపండితులకు అందజేశారు. వేదపండితులు ఈ పట్టువస్త్రాలను స్వామి అమ్మవార్లకు అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జే.శ్యామలరావుకు శ్రీకాళహస్తిదేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాట్లు చేసారు. దర్శనానంతరం శ్రీకాళహస్తి ఆలయ అధికారులు టీటీడీ ఈవోకు మృత్యుంజయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద, వేద పండితులచే ఆశీర్వాదం ఇప్పించి, స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. టీటీడీ ఈవో జే.శ్యామలరావు మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వామి అమ్మవార్ల కళ్యాణానికి పట్టు వస్త్రాలను అందజేయడం ఆనవాయితీగా వస్తుందని తను శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందజేయడం తమ పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి డిప్యూటీ, ఈవో కృష్ణారెడ్డి లోకేష్, హరి యాదవ్ సుదర్శన్ దుర్గాప్రసాద్ బాలాజీ వినయ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**అంబర్‌పేట్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుట్టుమిషన్ కు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట పోలీస్ స్టేషన్ డిఐ మల్లీశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు టైలర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త చందర్ పాల్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు పెబ్బేరు పట్టణంలోని మాస్టర్ మైండ్ హైస్కూల్లో శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితా విష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్య వేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఫుడ్ ఫెస్టివల్ ను పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ప్రాంగణమునందు వనపర్తి ఆర్డిఓ డి.సుబ్రహ్మణ్యం, ప్రారంభించారు. ఇట్టి కార్యక్ర మంలో న్యూఢిల్లీలోని లోటస్ టెంపుల్ నమూనా, బ్రెయిన్ పనితీరు, రోబో పనితీరు, హైడ్రాలిక్ మిషన్, డ్రిఫ్ట్ ఇరిగేషన్,సౌర మండల నమూనా, భౌతిక, రసాయన, జీవ, సాంఘిక, గణిత శాస్త్ర ప్రయోగశాలలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ క్లబ్బుల నిర్వహణ 100కు పైగా రకరకాల సైన్స్ వర్కింగ్ మోడల్ డెమో మోడల్ ప్రయోగాలను వచ్చినటువంటి విద్యార్థులను వారి తల్లిదండ్రుల ను ఆకట్టుకున్నాయి. ఇట్టి ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించినటువంటి రకరకాల వంటకాల రుచులను ఆస్వాదించారు. ఇట్టి కార్యక్రమంలో సరోజినీ హాస్పిటల్ ఎం.డి ఈ.భరత్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, డైరెక్టర్ రంగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ముగిసిన బీహార్ సహయోగ్ సమితి అఖండ అష్టం

### సమితి రాష్ట్ర అధ్యక్షులు బినయ్ కుమార్ యాదవ్



**మల్కాజ్గిరి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దుర్గామాత దేవాలయం ఇందిరా నెహ్రూ నగర్ మల్కాజిగిరిలో తెలంగాణ బీహార్ సహయోగ్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బినయ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అఖండ అష్టం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమాకాంత్ యాదవ్, బాలమ్ రాయ్ తన బృందంతో హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా భోజ్‌పురి కమ్యూనిటీ, రాజ్‌పుత్ కమ్యూనిటీకి చెందిన గిర్జా శంకర్ బియాస్, ధనంజయ్ సింగ్, పప్పు సింగ్ సంతోష్ సింగ్, సచిన్ సింగ్, బాలాజీ నగర్‌కు చెందిన భవేష్ యాదవ్ తన బృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ సతీష్ గౌడ్, బీజేపీ నాయకులు హాజరయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణ హరే కృష్ణ కీర్తనలు ఆలపించి, ప్రసాదాన్ని స్వీకరించిన ప్రజలందరికీ స్వాగతం పలికారు. అనంతరం కమిటీలోని సీనియర్ అధికారులు జయనాథ్ సింగ్, శంభునాథ్ భగత్, దశరథ్ సింగ్, కామేశ్వర్ భగత్, చంద్ర దేవ్ సింగ్, సుభాష్ యాదవ్, రాజ్‌నందన్ సింగ్, గేయానంద్ రాయ్, సురేశ్ యాదవ్, ప్రజలందరికీ ఘన స్వాగతం పలికారన్నారు. భగత్, ఉత్తమ్ యాదవ్, లాలన్ మిశ్రా, ఆనంద్ గుప్తా, దీపక్ గుప్తా, మనోజ్ భగత్, సునీల్ భగత్, మున్నా భగత్, రంజిత్ యాదవ్, బినోద్ గుప్తా, ఎం.బిజేంద్ర గుప్తా, గోవింద్ యాదవ్, జితేంద్ర గుప్తా, సునీల్ యాదవ్, గోపాల్ భగత్, గుల్షన్ కుమార్, సతీష్ యాదవ్, మున్నా యాదవ్, ప్రభూ ఖాండ్, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టైలర్ షాపులకు ఉచిత విద్యుత్తు అందించాలి

- చిలుకా నగర్ లో మేరు టైలర్స్ డే వేడుకలు
- మీరు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల నిధులు ఇవ్వాలి
- సీనియర్ కాంగ్రెస్ నేత వెంకటేష్



**చిలుకానగర్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మేరు సంఘం చిలుకా నగర్ డివిజన్ అధ్యక్షుడు వెన్ను రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మేరు "టైలర్స్ డే" వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక టైలర్స్ వద్ద నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర మేరు సంఘం ట్రస్టు చైర్మన్ పొడిశెట్టి నరసింగరావు ముఖ్య అతిథిగా విచ్చేసి కుట్టు మిషన్ కు పూజలు నిర్వహించినారు.మేరు సంఘం పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్తులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,రాష్ట్ర మేరు సంఘం నాయకులు కె.వెంకటేష్ మాట్లాడుతూ మేరు కార్పొరేషన్ ను త్వరగా ఏర్పాటు చేసి వంద కోట్లు రూపాయలు కార్పోరేషన్ ఇచ్చి మేరు కులస్తులను ఆదుకోవాలని అన్నారు. మేరు కుట్టు పని చేసుకునే వారికి ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని, టైలర్ షాపులకు ఉచితంగా కరెంటును సరఫరా చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో మేరు కులస్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.మేరు కుట్టు పని చేసుకునే వారికి పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మేరు సంఘం హాడ్ హాక్ కమిటీ కన్వీనర్ అడపా వెంకటేశ్వరరావు, రాష్ట్ర మేరు సంఘం నాయకులు కీర్తి రాజ్ గోపాల్, దీకొండ నరసింగరావు, ఎస్.బి.సంగే వార్,చిలుకా నగర్ డివిజన్ మేరు సంఘం నాయకులు ఒడపల్లి ఉపేందర్, నందగిరి రాజు, దీకొండ భాస్కర్, సింగ్ మధు, మేరు,చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆగం రెడ్డి,సీనియర్ నాయకులు ఎన్.మహేందర్, కొంపల్లి బాలరాజ్, మేరు యువకులు,మేరు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**మౌలాలి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఎన్నో యేండ్ల నుండి వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మౌలాలి హౌసింగ్ బోర్డు డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విషన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి, సిసిఎస్ ప్రతినిధి పద్మా రెడ్డి , శ్యామ్ సన్, ఎన్జీవో శ్యామల దేవి, రన్ అస్,బీవీ.కృష్ణా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ వీసీగా నేడు రాజశేఖర్ బాధ్యతలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** విశాఖ ఆంధ్ర విశ్వ విద్యాలయం వీసీగా నియ మితులైన ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ వచ్చే నెల ఒకటవ తేదీన బాధ్యతలు స్వీకరించ నున్నారు. ఖరగ్ పూర్ ఐఐటీలో సీనియర్ ప్రొఫెసర్ గా ఉన్న జిపి రాజశేఖర్ ను వీసీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రిందట ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికారికంగా మాత్రం శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టనున్నారు. వర్సిటీ వర్గాలు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి.

## సర్ సివి రామన్ అవార్డు అందుకున్న ప్రొఫెసర్ కుమార్



**హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్)** ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ మొదటి వారని ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మోలుగరం అన్నారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ సివి రామన్ ఆదర్శాలు నేటి విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని సైన్స్ రంగంలో అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఓయూ వైస్ ఛాన్సర్ కుమార్ ను సర్ సివి.రామన్ ఎక్సలెన్సీ అవార్డు-25ను సన్మానించి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ ఇంజనీర్ పడిగా ఉజ్వల్ చందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్ చాంద్ మునోత్ జైన్, సంస్థ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రోగ్రాం అడ్వైజర్ డా.రవితేజ, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ లు ఓయు వైస్ ఛాన్సలర్ ప్రొ.కుమార్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.




## ఆర్డీవో కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 28 (న్యూస్ న్యూస్):** టిడిపి అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికులను, మేం అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని చెప్పి ఈరోజు కాంట్రాక్ట్ కి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీన్ని కార్మికులు తీవ్రంగా ఖండిస్తూ ధర్నాకి దిగారు.ఆప్కాస్ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన సమస్యలని పరిష్కరించాలని లేదంటే సమ్మెకైనా వెనకాడబోమని ప్రజలను కలుపుకొని గట్టిగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి చంగయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెనగడం గురవయ్య గంధం మనీ జి వేణు వై కుమారు, వెలిగేంద్ర కార్మికులు పాల్గొన్నారు.

## పాకాలలో టైలర్స్ డే దినోత్సవం

### కర్ణాటక తరహాలో టైలర్లకు కనీస వేతనం అందించాలి





**చంద్రగిరి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పట్టణం చాందినిచౌక్ లో శ్రీచైతన్య టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వేణుబాబు,ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్,కార్యదర్శి శేఖర్ రెడ్డి,ట్రెజరర్ హబీబ్,సహాయ కార్యదర్శి త్యాగరాజులు ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పాకాల ఆర్టీసీ బస్టాండ్ నుండి పాకాల ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల టైలర్లకు సమగ్ర చట్టం అమలు చేయాలి అన్నారు.టైలర్లకు సమగ్ర చట్టం అమలు చేసి టైలర్ ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కర్ణాటకలో టైలర్లకు పదహారు వేల రూపాయలు వేతనం ఇస్తున్నారని, మన రాష్ట్రంలో కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. టైలర్ సంఘం మాజీ అధ్యక్షుడు ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా టైలర్ల దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని తెలియజేశారు. పాకాల మండలంలో టైలర్స్‌కు సమావేశం మందిరం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చంద్ర, వేణుగోపాల్, సుబ్రమణ్యం రెడ్డి, సుమారెడ్డి, ఇర్రంగారిపల్లి సుబ్రహ్మణ్యం, సిఐటియు మండల కన్వీనర్ ప్రసాద్ ఇతర టైలర్లు పాల్గొన్నారు.

## రేపు గ్రీన్ సిటీ కాలనీ ఎన్నికలు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ లో ఈ ఆదివారం కాలనీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ మేరకు కాలనీలో సమావేశమై ఎన్నికలపై చర్చించారు. మార్చి 2వ తేదీన ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు ఎన్నికలు నిర్వహించేందు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. గతంలో పనిచేసిన అసోసియేషన్ సభ్యుల గడువు ముగియడంతో ఎన్నికలకు వెళుతున్నట్టు వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో కాలనీ వాసులంతా పెద్ద ఎత్తున పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవాలని కోరారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో విజ్ఞాన మహోత్సవం



**శామీర్‌పేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండలం తుర్కపల్లిలోని సెయింట్ మేరీస్ సెంట్రల్ పాఠశాలలో శుక్రవారం శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులు తమ సృజనాత్మకతను శాస్త్రీయ అవగాహనను చాటిచెప్పేలా విభిన్నమైన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ, నూతన సాంకేతికతలు, ఆవిష్కరణలు, కృత్రిమ మేధస్సు, నానో టెక్నాలజీ, ఆవిష్కరణల వినియోగం వంటి అనేక విభాగాల ప్రదర్శనలను విద్యార్థులు ఉత్సాహంగా సిద్ధం చేశారు. ముఖ్యతిథి తిరుపతి రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ పరప్రసాద్ రెడ్డి, ఈ ప్రదర్శనలో విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి, వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ, పరిశోధనాత్మక ఆలోచనలను ఆయన ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ గ్రేస్ రెడ్డి, గౌసియా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించడంతో పాటు, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సిద్ధాంతాలను స్పష్టంగా వివరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనను సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

● జిల్లాలో రిటైర్ అయిన పోలీసులకు ఘన సన్మానం ● పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ



**సిద్దిపేట, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం. సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. మంజూర్ హుస్సేన్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై, స్పెషల్ బ్రాంచ్ సిద్దిపేట, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో వరకు 42 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు. యెల్లు కృష్ణారెడ్డి, ఏఆర్ ఎస్ఐ ఏఆర్ కానిస్టేబుల్,ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్ఐ అంచలంచలుగా పదవున్నతి పొందారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. ప్రస్తుతం సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిద్దిపేటలో విధులు నిర్వహిస్తూ వరకు డిపార్ట్మెంట్లో 39 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసినారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు, అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణచందర్, ధరణి కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సిసి నితిన్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్ పోర్టు పనులకు కేంద్రం అనుమతులు



వరంగల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామునూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్ కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపింది జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు ఎయిర్ పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు ఎయిర్ పోర్టు సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్ పోర్టు అథారిటీకి రోడ్లు భవనాల శాఖ లేఖ రాసింది మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్ వే విస్తరణ టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఏటీసీ నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు భవనాల శాఖ వెల్లడించింది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి భారత్ చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ రెక్కలు రానున్నాయి అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట్ నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం మంత్రి కోమటిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్ పోకల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్ పోర్టు పనులు వేగవంతమవుతాయన్నారు మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం

● ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికిన తోటి పోలీసులు ● కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి




**కరీంనగర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** కరీంనగర్ కమీషనరేట్‌లో పనిచేస్తూ పదవీకాలం ముగిసిన కమ్యూనికేషన్ విభాగం నందు పనిచేస్తున్న ఎస్సై జి.నరసింహారావు ఇద్దరు ఏఎస్సైలు సీసీఆర్బి నందు విధులు నిర్వహిస్తున్న యం.డి. మన్సూర్, రూరల్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కె.అంజయ్య సుదీర్ఘ కాలంపాటు పోలీసు శాఖకు సేవలందించి శుక్రవారం పదవి విరమణ పొందారు. కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు. ఇంతకాలం సేవలందించగలిగారంటే కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న అధికారులకు పోలీస్ కమీషనర్ పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణతో పాటుగా సీసీఆర్బి ఏసీపీ విజయ్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి సంక్షేమం, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటిపై ఏ జండా ఉన్నా పేదలకు మేలు చేయండి

● అధికారులు బాగా పని చేసి మంచి పేరు తెచ్చుకోండి ● మహేశ్వరం మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే సబిత



**మహేశ్వరం, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** అధికారులు బాగా పని చేయండి మంచి పేరు తెచ్చుకోండి అని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారుల తో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే సబితా రెడ్డి హాజరై మాట్లాడుతూ అధికారులు బాగా పనిచేస్తున్నప్పటికి వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచి నీటిసమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అర్హత ఉన్న వారి ఇంటిపై ఏ పార్టీ జండా ఎగురుతున్న సరే బెనిఫిషర్ కి లబ్ధి చెయ్యాలనే పని చేస్తానన్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతు బంధు ద్వారా గత 10 సంవత్సరాలలో ఒక్కొక్క రైతుకు ఎన్ని డబ్బులు అందినాయి, రైతు భరోసా ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాల వరకు వేశాము వాటి వివరాలు వ్యవసాయ అధికారులను కోరగా పాత వివరాలకై కొంత గడువు కోరిన అధికారులు మండలంలో పెద్దమ్మ తాండ,తూప్రకుర్ద్ లలో మాత్రమే రైతు భరోసా అమలైందన్నారు. ఉపాధి హామీ పతాకానికి సంబంధించి ప్రతి గ్రామ పంచాయితీలో పరిధిలో పని కల్పించడానికి అవకాశం ఉన్న భూములను గుర్తించడం, అవకాశం లేని గ్రామాల్లో ప్రయివేటు వెంచర్లలో చెయ్యడానికి, రోడ్లకు ఇరువైపుల గుంతలు పూడ్చే వాటికి వీలుంటే ప్రభుత్వానికి ప్రపోజల్ పంపమని చెప్పారు. రంజాన్ పండుగ సంబంధించి పండగలు హిందు, ముస్లిం, క్రిస్టియన్ ఏ పండగలైన సరే నీటి సమస్యలు రాకుండా చూడాలని ప్రజల సమస్యలు ఏవైనా సరే ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని విలేజ్ సెక్రెటరీలకు సూచించారు, విలేజ్ సెక్రెటరీలు అందరూ యంగ్ స్టార్స్ ఉన్నారు. బాగా పని చెయ్యండి మీ బాధ్యత నేను తీసుకుంటానన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




**హబ్సిగూడ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమత్తుల కారణంగా ఈ నెల 1తేదీ శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు విద్యుత్ శాఖ హబ్సిగూడ ఏ.ఈ. వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. లెవెన్ కె.వి ఐఎస్ఐ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రవీంద్రనగర్ లైన్ 5 నుండి 27 వరకు హబ్సిగూడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కెవి రవీంద్ర నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిన్నర గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏ.ఈ తెలిపారు. ఆ సమయంలో జే ఎస్ ఎన్ కాలనీ ఎస్ఎస్ నగర్ మహేశ్వరి నగర్ పార్ట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం




**ఉప్పల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా విద్యార్తులకు క్విజ్, సైన్స్ రంగోలి, జిజ్ఞాస ప్రాజెక్టులు వివిధ విభాగాలలో పిల్లలు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు నగదు బహుమతులు వారి భవిష్యత్తుకు బాటలు వేసే పోటీ పరీక్షలకు సంభందించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సర్, వైస్ ప్రిన్సిపాల్ డా. రవి ప్రసాద్ గారు, ఈ కార్యక్రమానికి ముఖ్య కన్వీనర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.శ్రీనివాస్ రావు అకడమిక్ కో ఆర్డినేటర్ గీత కంప్యూటర్ విభాగం డా.యమున రాజనీతి శాస్త్ర విభాగం డా. రాజశ్రీ, డా.తిరుపతయ్య సత్యనారాయణ విజయ్ కుమార్, అధ్యాపకులకు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## సెయింట్ ఆన్స్‌లో జాతీయ సైన్స్ వేడుకలు



**మేడ్చల్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** మేడ్చల్ ఉమానగర్ కాలనీలో ఉన్న సెయింట్ ఆన్స్ హై స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జైపాల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ ఎక్స్పెరిమెంట్స్, కె. జి విద్యార్థులు చేసిన నృత్యాలు, యాక్టివిటీస్, చూసి వారు పిల్లలని అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నిజాయితీ, పట్టుదల, లక్ష్యం ఉంటే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని అన్నారు. వివిధ కార్యక్రమాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**మేడ్చల్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. పాఠశాల యాజమాన్యం, కమిషనర్ నాగిరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులను వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడగడం జరిగింది. అనంతరం కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఆలోచన విధానాన్ని కలిగి ఉండాలని అన్నారు. మన చుట్టూ ఉన్న ప్రతి పరికరాన్ని ఎవరో ఒకరు కొన్ని సంవత్సరాలు కష్టపడి తయారు చేసినదేనని అన్నారు. మానవ జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని, విద్యార్థులుగా మీరు కూడ భవిష్యత్తులో తక్కువ ఖర్చులో సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రాజెక్టులను తయారు చేయాలని తెలిపారు. చదివేటప్పుడు అర్థం చేసుకుని చదవాలని అర్థం కాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా చదువు అనేది మార్కుల కోసం కాకుండా కొత్త కొత్త విషయాలను, నైపుణ్యాలను వెలికి తీసే విధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, రాజేందర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జ్ అనిత ప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలిసిన మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, షేర్ రమణ్, అవినాష్, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని సూచించినట్లుగా తెలిపారు.

– బాలాపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):

## శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ ఫెయిర్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** సమాజంలో అంధకారం ఆవరించినప్పుడు వెలుగులు నింపుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే ఏకైక సాధనం శాస్త్రీయత అని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అత్తాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్ స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకుపోగలదని ఆయన అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక కార్యక్రమాలు అభినందించదగ్గ విషయమన్నారు. అందుకు తన నుండి కావలసినంత సహకారం అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోవిడ్ వంటి మహమ్మారి కాలంలో సైతం సైన్స్ గణనీయమైన ఉన్నతమైన పాత్రను పోషించిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. మానవాళి అభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎనలేనిదన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలను చేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ పుష్ప, రీజనల్ ఇంచార్జ్ శ్రీకాంత్, అనిత, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తోనే రైతుల సంక్షేమం

### పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి



**ముస్తాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా రైతులను గుండెల్లో పెట్టుకొని చూసుకుందని, రైతుకు కావలసిన సంక్షేమ పథకాలను అందించి అండగా నిలిచిందని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను మోసం చేస్తూ బిఆర్ఎస్ నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుంద న్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదన్నారు. ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ రైతులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ కార్యకర్తల పైన తప్పుడు కేసులను బనాయించడం పై తీవ్రంగా ఖండి స్తున్నాన్నామని తెలిపారు. రైతులకు అండగా ఉండాలి కానీ రైతులను జైలుకు పంపే దురాలోచన ఉండకూడదని, ఎన్ని సమస్యలు వచ్చినా రైతుల కోసం మా పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడే శ్రీనివాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారుద.

## తొలి రాష్ట్రపతికి వాసవి క్లబ్ నివాళులు




**జగ్గంపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జగ్గంపేట వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బిటెక్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు స్వాతంత్ర భారతదేశానికి తొలి రాష్ట్రపతిగా సేవలందించి భారతదేశ అభివృద్ధికి సహకరించి ప్రజలకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి రామానుజ, వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ పొట్టి రాజేష్, వాసవి క్లబ్ ట్రెజరర్ నిట్టాల శ్రీనివాస్, తిరుమలాయ పాలెం మాజీ సర్పంచ్ మతంశెట్టి సాయిబాబా, ఉద్దగిరి కామేశ్వరరావు, కాకి ఆనందకుమార్, కాకి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగ్గుట్ట ఆలయ హుండీ లెక్కింపు




**ఉప్పల్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లికార్జున స్వామివారి ఆలయం హుండీ లెక్కింపు శుక్రవారం జరిగింది. రెండు నెలల నుండి ఆదాయం రూ.73,517 రూపాయలు వచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవాదాయ శాఖా ఇన్స్పెక్టర్ డి.రవి కుమార్ ,ఈఓ రమాదేవి ,ట్రస్టీ గొరిగే మల్లేష్ కురుమ, డైరెక్టర్ రొండ్ల శ్రీకాంత్ రెడ్డి, గన్నారం విజయ్ కుమార్, క్లర్క్ చంద్రశేఖర్ కొండూరి రమేష్ పంతులు ఫణికుమార్, పంపన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను సాధించాలి



- శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది
- పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావు

**బాలాపూర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** భారతదేశం 2047 వరకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే మొదటి స్థానాన్ని చేరుకుం టుందని మాజీ డిఆర్డిఎల్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ ప్రహ్లాద రామారావు అన్నారు. నాదర్గుల్లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ఎంవీఎస్ఆర్ కళాశాలలో సైన్సెస్, హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ప్రొ ఏఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక అభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు పెరిగాయని, పరిశోధనల ద్వారా ఇంకా వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అయితే దానికి తగిన నైపుణ్యాలను యువత నేర్చుకోవాలని సూచనలు ఇచ్చారు. అనంతరం మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పివిఆర్ కశ్యప్ మాట్లాడుతూ విద్యార్థులు సాధారణ ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, ఈ సైన్స్ దినోత్సవ ఉద్దేశమని, అకాడమిక్స్తో పాటు శాస్త్ర సాంకేతిక విద్యారంగాలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల బాధ్యత అన్నారు. రాబోయే కాలంలో తమ కళాశాల ఎంవీఎస్ఆర్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ గుంటూరు, సీనియర్ డీన్ ప్రొఫెసర్ వర్ధని చుండూరు, డీన్ లు ప్రొఫెసర్ వేణుగోపాలరావు, ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, హెచ్ఓడీలు, ప్రొఫెసర్లు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ నెల పౌరహక్కుల దినోత్సవం



**నారాయణపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, పి ఓ ఏ ,(పోక్సో చట్టం), పి సి ఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# లక్ష్యసాధన దిశగా విద్యార్థులను నడిపించాలి

### ఘనంగా స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే వేడుకలు




**మేడ్చల్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన దిశగా కృషి చేయాలని ప్రముఖ వ్యాపారవేత్త సృజన్ సింహ మెరుగు అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం స్ఫూర్తి జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జీవితంలో రెండు రకాల లక్ష్యాలు ఉంటాయని దీర్ఘకాలిక, స్వల్పకాలికం అని అన్నారు. విద్యార్థులు వారి భవిష్యత్తు కోసం ఇప్పటినుండే ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి విద్యార్థులో నైపుణ్యం ఉంటుందని దానిని వెలికి తీసే గురుతర బాధ్యత గురువులదని అన్నారు. ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థి దశలో చాలా కీలకమైనదని ఈ రెండు సంవత్సరాలు సరైన మార్గంలో ప్రయాణించి విద్యను అభ్యసించగలిగితే ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, రామ్ శంకర్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం



### ఒకరు మృతి 30 మందికి తీవ్ర గాయాలు




**పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రెండు కార్లు అతివేగంగా, అతి నిర్లక్ష్యంగా వెహికిల్స్ నడిపి పరస్పరం ఢీకొని డివైడర్ ఎక్కి మరో బస్సును ఢీ కొట్టాయి. దీంతో ఒక కారులో ఉన్న ఓ వ్యక్తి స్పాట్ డెడ్ అవ్వగా ప్రైవేటు బస్సులో ప్రయాణించే 30 మందికి తీవ్ర గాయాలు అయిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు సమీపంలోని రంగాపూర్ బైపాస్ వద్ద నేషనల్ హైవేపై శుక్రవారం సాయంత్రం జరిగింది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరుకు చెందిన ముష్టి విష్ణు(35), తన కుటుంబంతో, మరో కారులో 8 మంది మహబూబ్ నగర్ వైపు వెళ్తున్నారు. అదేవిధంగా హైదరాబాద్ లోని వనస్థలిపురానికి చెందిన ఓ పెళ్లి బృందం 40 మంది ప్రైవేటు ట్రావెల్స్ లో తిరుపతికి వెళు తున్నారు. పెబ్బేరు సమీపంలోని రంగాపూర్ బైపాస్లో నేషనల్ హైవే 44పై మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న రెండు కార్లు అతివేగంగా, అతి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి పరస్పరం ఢీకొట్టుకొని డివైడర్ పైకి ఎక్కి తిరుపతి వైపు వెళ్తున్న పెళ్లి బస్సును ఢీ కొట్టాయి. దీంతో బస్సు డివైడర్ పైకి దూసుకెళ్లింది. ప్రమాదంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ముష్టి విష్ణు(35) స్పాట్లోనే చనిపోయాడు. అతని కారులో ఉన్న భార్య పరిస్థితి సీరియస్ గా ఉంది. కుమారుడికి కాలు విరగగా ఇద్దరు కుమార్తెలు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. అదేవిధంగా మరో కారులో సైతం 8 మందితో వెళ్తున్న కుటుంబ సభ్యులు కూడా గాయాలపాలయ్యారు. బస్సులో తిరుపతికి వెళు తున్న 30 మంది తీవ్రగాయాల పాలయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన నేషనల్ హైవే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ముష్టి విష్ణును, క్షత గాత్రులను హైవే, 108 అంబులెన్సుల ద్వారా వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరగడంతో ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం తెలుసుకున్న పెబ్బేరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి దాదాపు 3, 4 గంటల పాటు శ్రమించి ట్రాఫిక్ ను సరి చేశారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను త్వరగా ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. నారాయణపేట మండలం లింగంపల్లి శివారు సర్వే నెంబర్ 30 లో గల 20 ఎకరాలలో నిర్మించ తలపెట్టిన పాఠశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయం సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందని వాటికీ సంబందించిన పనులను త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సుమారు రూ.200 కోట్లతో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సంబందించిన ఏర్పాట్లు త్వరితగిన మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా డీప్యూటీ ఈ. ఈ.రాము, తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

## మనోహరాబాద్ ఇన్చార్జి ఎంపీడీవోగా కృష్ణమూర్తి



**మనోహరాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల పరిషత్ కార్యాలయానికి వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఇతని పదవి కాలం ముగియడంతో విరమణ తీసుకున్నారు. నూతనంగా మనోహరాబాద్ మండల ప్రజా పరిషత్ అధికారికంగా అడిషనల్ ఇన్చార్జి ఎంపిడిఓ గా బి. క్రిష్ణమూర్తికి బాధ్యతలను ఇవ్వడం జరిగింది. ఇతను గతంలో మనోహరాబాద్ మండల పరిషత్ లో సూపరింటెండెంట్ గా బాధ్యతలను నిర్వర్తించారు. దీని దృష్ట్యా ఎంపీడీవోగా, అధికారులు కృష్ణమూర్తికి బాధ్యతలను అప్పగించారు.

## మోత్కూర్ మండల టియూడబ్ల్యూజె నూతన కార్యవర్గం



**మోత్కూరు, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** మోత్కూర్ మండల కేంద్రంలో టియూడబ్ల్యూజె (ఐజెయూ) నూతన కమిటీని శుక్రవారం స్థానిక గ్రంధాలయంలో యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెల్మినేటి జహంగీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధబ్బేటి సోంబాబు, అధ్యక్షులుగా ఆకవరం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి వెంకన్న, ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బుంగపట్ల యాకయ్య, కోశాధికారి గా గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు, గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్.ఎన్ చారి, మండల కమిటీ ప్రతినిధులు ఎం.డి షాకీర్, చేపూరి అనిల్, కాపర్తి సైమన్, ధబ్బేటి రమేష్, గాదేనబోయిన నాగరాజు, వారాల నరేష్, పోచం కన్నయ్య, నర్రె సురేష్, ముషం శ్రీను, బుంగపట్ల యాకయ్య, బిల్లపాటి గోవర్ధన్ రెడ్డి, సూరారం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## బిక్కవోలులో ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు



**బిక్కవోలు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో శుక్రవారం కుట్టుమిషన్ సృష్టికర్త విలియం హెూ జన్మదినం పురస్కరించుకుని టైలర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ల సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో విలియంహెూ చిత్రపటానికి దర్జీలంతా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టైలర్ల సంఘ అధ్యక్షుడు చింతపల్లి భద్రరావు మాట్లాడుతూ రెడీమేడ్ రంగం బాగా అభివృద్ధి చెందడంతో టైలర్లు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారని తమను అన్నివిధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రుణాలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరులో దర్జీలకు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ టైలర్లను సత్కరించారు. కార్యక్రమంలో మండల టైలర్ల సంఘ అధ్యక్షుడు వానపల్లి గౌరి శంకర్, కార్యదర్శి పి. సోమశేఖర్ (చిన్నా టైలర్) , ఉపాధ్యక్షుడు ఎస్.వి.వి.సత్యనారాయణ, ఒ వి. రమణ, ఇందన వెంకట రమణ, సూరిబాబు, ఆతవ అప్పారావు తదితర సంఘ సభ్యులతో సహా అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని పంటలకు మానేరు కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు వారంలో రెండు రోజుల నీరు ఇవ్వాలని ఇరిగేషన్ ఈఈ అమరేందర్ రెడ్డి కి తన కార్యాలయంలో బైతి నవీన్ వినతిపత్రం అందజేశారు.

– ముస్తాబాద్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

### హాజరైన మల్కాజిగిరి ఎంపీ ఈటల



**మేడ్చల్, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణంలో పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు క్రిష్ణా గౌడ్, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్, నాయకులు సకరబోయిన వెంకటేష్, కిషన్, సురేష్, అంజనేయులు, బట్టికడి విక్రమ్, సుంకు నవీన్, నాగరాజు, శ్రీకాంత్, కృష్ణ, వినయ్, యాదవ సంఘం సభ్యులు గోపాల్, రాము యాదవ్, నర్సింగ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నీరందక ఎండిన పంట పొలాలు

### నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్



**మోత్కూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** భూగర్భ జలాలు అడుగంటి నిరందక ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో బావిలో నీరు అడిగంటి ఎండిపోయిన దడిపల్లి సైదులు వరిపొలాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మండలం లోని పలు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు,బావులు ఎండిపోయి వరిపంట ఎండిపోయిందని ఎంతో ఆశతో ఎకరానికి దాదాపు రూ.30 వేల పెట్టుబడి పెట్టి, రెండు నెలల పాటు కష్టపడి వరిపంట వేస్తే,నిండు పొట్ట దశలో నీళ్ళు లేక నిలువునా ఎండిపోయిందని అన్నారు. ప్రభుత్వం అధికారులతో క్షేత్ర స్థాయిలో సర్వే చేయించి పంట ఎండిపోయి నష్ట పోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం



**చింతూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** చింతూరు లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్ర పటానికి నివాళులు అర్పించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల తయారు చేసిన నమూనాలు ఎంతో కొత్తగా ఆసక్తిగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు స్వాతి, రమేష్, నాగరాజు, పెంటమ్మ ఇన్సుజాత సుబ్బయ్య, రత్తయ్య, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు భద్రయ్య,రాజు శ్రీనివాస్, జయ, శ్రీరామ్ మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు

## మై ఛాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన

**వరంగల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మై ఛాయిసెస్ సంస్థ తరఫున కుటుంబ అవగాహన కార్యక్రమం సికేఎం కాలేజ్ జంక్షన్ నందు నిర్వహించడం జరిగింది దీంట్లో కుటుంబంలో లోపాలు భార్యాభర్తల కలహాలు కుటుంబ సభ్యులు ఏ విధంగా కలిసి మెలసి ఉండాలి సమాజంలో కుటుంబం కుటుంబంలో మహిళలపై హింస బాలికలపై దాడులు అంతం చేయాలని వీటిపై వ్యతిరేకంగా పోరాడాలని ఈ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిరంజీవి పీస్ మేకర్ డి శ్రీనివాస్ మంద వరప్రసాద్ జెసి అనిల్ జన్ను అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### నూతన ఆవిష్కరణలపై

# యువత దృష్టి సారించాలి

### చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చింతూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ముల్లి శేఖర్ మాట్లాడుతూ సి.వి రామన్ యావత్ భారత దేశం గర్వపడే విధంగా రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని ఆవిష్కరించార న్నారు. ఈ సిద్ధాంతం వలన శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడు భారత్ అత్యున్నత స్థాయికి చేరిందన్నారు. కృషి, పట్టుదల సునిశిత పరిశీలన,ఏదైనా సాదించాలి అనే పట్టుదల ఉన్నప్పుడే యువత సైన్స్ రంగంలో ముందుకు వెళ్ళగలుగుతుందన్నారు. ఫిజిక్స్ అధ్యాపకులు యం.నాగ మోహన్ రావు మాట్లాడుతూ సి.వి.రామన్ ఆలోచన విధానం ద్వారా నేడు మనదేశానికి నూతన శాస్త్ర సాంకేతిక పరికరాలు వచ్చాయనీ తెలిపారు. అర్థశాస్త్రం విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ కేవలం 200 రూపాయలు ఖర్చుతో నోబెల్ బహుమతి పొందిన గొప్ప శాస్త్ర వేత్త సీ.వి.రామన్ అని కొనియాడారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ వై. పద్మ మాట్లాడుతూ సివి రామన్ను ఆదర్శంగా తీసుకోని విద్యార్థులు ముందుకు వెళ్ళాలన్నారు. కంప్యూటర్ అధ్యాపకులు నూనె రమేష్ మాట్లాడుతూ సైన్స్, ప్రకృతిని అనుసంధానం చేసుకుంటూ నేటి యువత క్రొత్త ఆవిష్కరణలు చెయ్యాలన్నారు. ఈ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తాము తయారుచేసిన వివిధ మోడల్స్ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. హారతి, యస్. అప్పనమ్మ, కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, జి. సాయి కుమార్,రాజబాబు,బి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**జగ్గంపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** ప్రపంచ టైలర్స్డే వేడుకలను శుక్రవారం స్థానిక చెరువు గట్టుపై గల టైలర్స్ అసోసియేషన్ భవనంలో శ్రీ షిరిడి సాయి ప్రైమరీ టైలర్స్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ కార్యాలయంలో కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి టైలర్స్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం టైలర్స్ జెండాకు వందనం చేసి ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కొత్త వెంకటేశ్వరరావు జోన్ చైర్మన్ పొట్టి రాజేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు మానేపల్లి రామానుజ తదితరులు టైలర్స్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కింతాడ రమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో టైలర్స్ కు రుణాలు మంజూరు చేయాలని, 50 సంవత్సరాల పైబడిన టైలర్స్ కు పెన్షన్ ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు అందజేయాలని అన్ని రకాలుగాటైలర్స్ను ఆదుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సహకారంతో సంఘానికి స్థలం భవనం సమకూర్చుకున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, పసగాడా సోమేశ్వరరావు, సింగవరపు శ్రీను (టీ ఫోర్) కేసు బోయిన నాగేశ్వరరావు, (చిన్ని) ఆదిమూలపు ప్రసాద్, వాకా నాగిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, బొడ్డు కొండ శ్రీను, నిలపల్లి వాసు, చిట్టి మాని సత్యనారాయణ, జీలం అప్పారావు, బోరం మల్లేష్, తుమ్మల కిషోర్, కింతాడ శ్రీను, ఆనెం గుర్రన్న, మజ్జి సత్యనారాయణ, బీరక సోమరాజు, ఆకుల సూర్య అప్పారావు, సప్పద వెంకన్న, బీరక బసవరాజు, అనుపోజ్ కాంతారావు, పాము సురేష్, బంక రాజేష్, మహిళా టైలర్స్ తేల్లాప్రగడ వెంకటలక్ష్మి, కొమ్మోజు వీర తులసి అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

# పీఎంపీ లకు నరాలు గుండె వ్యాధులపై అవగాహన



**జగ్గంపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** పల్లెల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు వ్యాధులను గుర్తించి ప్రాథమిక వైద్యం అందించడంలో వ్యాధుల పట్ల అవగాహన ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బలభద్ర వెంకట రాజు అన్నారు.శుక్రవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) జగ్గంపేట, గండేపల్లి మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మండల అధ్యక్షులు నూరుద్దీన్ బాషా అధ్యక్షతన జగ్గంపేటలో నిర్వహించారు.ఈ సదస్సులో న్యూరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర వెంకట రాజు మాట్లాడుతు మెదడు సంబంధిత వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించగల్గితే చికిత్స అందించడం సులభమని, బ్రెయిన్ స్ట్రోక్లో తొలి మూడు గంటల సమయంలో ఈ గోల్డెన్ హవర్ లో చికిత్స అందించగల్గితే పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు.

గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ బలభద్ర రఘువీర్ మాట్లాడుతూ జీర్ణకోశ వ్యాధుల గురించి, కాలేయ వ్యాధుల గురించి వివరించారు. కార్డియోలజిస్ట్ డాక్టర్ ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత కూడా హార్ట్ ఎటాక్ లకు గురవ్వడానికి కారణం వ్యాయామం లేక పోవడం, నేటి ఆహారపు అలవాట్లేనని అన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు టి ఎస్ ఎన్ మూర్తి, జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,మండల కార్యదర్శి జగతా బాబ్జీ, కోశాధికారి ఎ రమణ,దొడ్డి సుబ్బారావు, కుమార్, రాఘవ, వలీషా,కె కృష్ణ, వీవీఎస్ మూర్తి, మారుతీ తదితరులు హాజరయ్యారు. అనంతరం వైద్యనిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ముశిపట్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు



**మోత్కూరు, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** మండలంలోని ముశిపట్ల గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు బడ్జెట్ కోసం చిట్కాలు, అకౌంట్ ఓపెనింగ్ విధానం,మైక్రో సేవింగ్ విధానం,వినియోగదారుల రక్షణ చట్టాలు,ఆర్థిక వివేకాన్ని పెంపొందించేలా పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ఆర్థిక సురక్షితతను పెంపొందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. స్థానిక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తి కనబరిచరని,ఆర్థిక అక్షరాస్యత పెరిగితే వ్యక్తిగతంగా, సమాజపరంగా ఎంతో మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిజిబి ఫీల్డ్ ఆఫీసర్ అమృతరాజు, కౌన్సిలర్లు యుగంధర్, మహేష్, నగేష్, దామోదర్ రెడ్డి,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో 30 పడకల దవాఖాన

### జీవో కాఫీ విడుదల చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల కేంద్రానికి 30 పడగల ఆసుపత్రి మంజూరు అయినట్టు అట్టి జీవో కాపీని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.పెబ్బేరు పట్టణానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు అవుతుండటం వల్ల పెబ్బేరులో 30 పడకల ఆసుపత్రి అవసరమని తూడి మేఘారెడ్డి మంజూరు చేయడం జరిగిందని,14 నెలల నుంచి పెబ్బేరు మండలానికి నిధులలో ప్రత్యేకమైన పెద్దపీట వేయడం జరుగుతుందని,పెబ్బేరు మండలంపై ప్రత్యేక దృష్టి సాధించి పెబ్బేరు మండలానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మా,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రి మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహిస్తారని తెలిపారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,రంగాపురం రాంచంద్రారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్,యుగేందర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు

## పరీక్షల సామగ్రి అందజేసిన క్షత్రియ యూత్ ఫెడరేషన్




**బిక్కవోలు, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ద్వారా సమకూర్చబడిన పరీక్షా సామగ్రిని అనపర్తి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణంరాజు విద్యార్థులకు అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫ్వేర్ ను సందర్శించి బాల బాలికను అభినందించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి పరీక్షలు రానున్నాయని ప్రతి విద్యార్థి ఒత్తిళ్లకు లోను కాకుండా జాగ్రత్తగా పరీక్షలు వ్రాయాలని ముందుగా బాగా వచ్చిన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాసి తరువాత మిగిలిన ప్రశ్నలకు జవాబులు రాయాలని అంతేకాకుండా చేతి వ్రాత అందంగా ఉండేలా చూసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు వాసు, హరి, సాయి, విశ్వేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



**వరంగల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఏసీపీ భోజరాజు ఎస్ ఐ లు సాధిక్ అలీ రవీందర్ మధు బాబులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని ,ఆరోగ్యం శ్రద్ద వహించాలని నిత్యం వ్యాయామం కోసం కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి సురేష్ కుమార్ ఏసీపీలు నాగయ్య సురేంద్ర, సత్యనారాయణ ఆర్ఐలు సతీష్ శ్రీనివాస్ స్పర్జన్ రాజ్ ఆర్ ఎస్ ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




**ఇల్లందు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** శ్రీ చైతన్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో 23 వ కళాశాల విద్యార్థి వీడ్కోలు సభ శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రామలింగేశ్వరావు, మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.హుస్సేన్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కృషి. పట్టుదల ఆత్మ విశ్వాసం క్రమశిక్షణతో నిరంతరం జ్ఞాన సముపార్జన ద్వారా ఉన్నత శిఖరాలు అదిరోహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.అప్పారావు, చైర్మన్ ఆఫ్ డైరెక్టర్ ఆఫ్ శ్రీ చైతన్య కాలేజ్ పి.హేమలత, కె.వెంకటస్వామి, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ పత్తి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఘనంగా బోనాలు

**కల్హేర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఫతేపూర్ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం నైవేద్యంగా సమర్పించి సాయంత్రం అమ్మవారికి డప్పు చప్పులతో శివసత్తుల కోలాటంతో భక్తిశ్రద్ధలతో దుర్గామాత నామస్మరణతో అమ్మవారికి బోనాలు సమర్పించి మంగళ హారతి ఇవ్వడం జరుగుతుంది. అనంతరం భక్తులు తమ కోరికలు నెరవేరాలని అమ్మవారిని వేడుకుంటారు.



# ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతుల ధర్నా




**వలిగొండ, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నీరు లేక వరి పంట ఎండిపోయిన రైతుల ను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాటూరి బాలరాజు మాట్లాడుతూ జిల్లాలో బోరు బావులపై ఆధారపడి వరి సాగుచేసిన రైతులు ప్రైవేట్ వడ్డీలకు అప్పులు చేసి పంటలు వేశారని తెలిపారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని సుంకిశాల, పులిగిల్ల , గోలిగూడెం, క%శీ%చనపల్లి, చిత్తాపురం, పహిల్వాన్ పురం, పల్లెవంపు, టేకుల సోమవారం గ్రామాలలో సర్వే నిర్వహించి పంటలను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఆరు కాలం కష్టపడి ఎకరానికి లకు పెట్టుబడి పెట్టిన రైతాంగం పొట్ట దశలో ఉన్న పంట చేలు నీరు లేక ఎండిపోయాయని పశువుల మేతకు కోసి వేస్తున్నారని పంటలు పోయే అప్పులు తీరే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం గ్రామాల వారీగా పంటల వారీగా రైతుల పొలాల పంట నష్ట%శీ% అంచనా వేసి సర్వే రిపోర్టుని ప్రభుత్వానికి అందించాలని ,జిల్లా, కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా మంత్రులు శాసనసభ్యులు తక్షణము స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని కుల పంటలను పరిశీలన చేసి ప్రభుత్వం ద్వారా వరికి మనకి 25 వేల రూపాయల చొప్పున మిర్చికి 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వాకిటి వెంకటరెడ్డి, మండల నాయకులు కొండే కిష్టయ్య, మంగ బాలయ్య, బందారపు ధనంజయ, రైతులు మల్లారెడ్డి, కొమ్మిడి సత్తిరెడ్డి, మొగిలిపాక ఎల్లస్వామి, పోలేపల్లి ఉప్పలయ్య, కందుల మత్స్యగిరి, దంతూరి నరసింహ, చేగురి ఐలయ్య, తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారానికి పోరాడుదాం




**మోత్కూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మోత్కూరు మండల జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకొని వాటి సాధనకు జర్నలిస్టులందరూ కలిసికట్టుగా పోరాడదామని టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెలిమినేటి జహంగిర్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో టి యూ డబ్ల్యూ జె (ఐ జె యూ) నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా సంయుక్త కార్యదర్శి దబ్బెటి సోంబాబు గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జహంగీర్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని, మున్ముందు కూడా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు.

మోత్కూర్ లో జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఎమ్మెల్యే సామెల్ దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. అనంతరం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా 24 మంది జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు కాయితాల నర్సిరెడ్డి,ఎస్.ఎన్ చారి, మండల కమిటీ ప్రతినిధులు ఎం.డి షాకీర్, సి.హెచ్ అనిల్, కె.సైమన్, ఆకవరం శ్రీనివాసులు, గుండు ప్రసాద్, మాశెట్టి వెంకన్న,గంట శ్రీనివాస్ రెడ్డి, ధబ్బేటి రమేష్, గాదెనబోయిన నాగరాజు, వారాల నరేష్,పోచం కన్నయ్య, నర్రె సురేష్, ముషం శ్రీను, బుంగపట్ల యాకయ్య,బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి, సూరారం నర్సింహా, బోయిని వెంకన్న, గణగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అందరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శుక్రవారం తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దుకాణాల యజమానులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా జీవనానికి హానికలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేందుకు నగరంలోని ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరంలో ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రచారం కల్పించనున్నమని తెలిపారు. అలాగే అన్ని దుకాణాల వారు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ బ్యాగుల ఇవ్వడం, పేపర్ కవర్లు వాడడం, మాంసాహార దుకాణాల వారు టిఫిన్ బాక్సులు వినియోగించడం వంటివి చేయడం వలన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి కృషి చేసినా తిరుపతి చుట్టుపక్కల నుండి ఎక్కువగా వస్తున్నాయని పలువురు తెలిపారని అన్నారు. కలెక్టర్‌తో చర్చించి తిరుపతి చుట్టుపక్కల కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డి.ఈ.లు రాజు, మహేష్, మధు, రమణ, లలిత, రెవెన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్టోరల్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రికి ఉద్యమకారుల ఉత్తరాలు




**వలిగొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఆధ్వర్యంలో ఉద్యమకారులు ముఖ్యమంత్రికి ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ ఆయనకు లేఖలు రాశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షురాలు హైట్ పాముల పుష్ప, జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, కదిరిని స్వామి, కొండూరు సత్తయ్య, కన్నెకటి శ్రీనివాస్ చారి, కుసునూరు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ తింటే బ్లడ్ ఫ్లూ రాదు

### కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్



**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** చికెన్ తింటే బ్లడ్ ఫ్లూ రాదని కంపెనీ ఏజీఎం జ్ఞాన శేఖర్ అన్నారు. ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదు లాబాద్ రోడ్‌లో రామిరెడ్డి చికెన్ సెంటర్ యాజమాని అబ్బాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రీ చికెన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోళ్లకు బ్లడ్ ఫ్లూ రావడంతో చికెన్ ప్రియులు పూర్తిగా చికెన్ తినడం మానుకున్నారని, పౌల్ట్రీ యజమానులు తీవ్రంగా నష్టపోయారని, ప్రజలు అపోహాలు నమ్మవద్దని ఆయన అన్నారు. చికెన్ తిన్నట్లయితే ఎలాంటి బర్డ్ ఫ్లూ రాదని తెలిపారు. క్వింటాళ్ల చికెన్ ఫ్రై, ఉడకబెట్టిన కోడిగుడ్లను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఫ్రీ చికెన్ పకోడీ గుడ్లు అందుకున్నారు. దాదాపుగా రెండు వేల మందికి ఫ్రీగా ఈ చికెన్ మేళాలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగ్ రావు బి ఆర్ ఎస్ నాయకులు పల్లె విజయ్ గౌడ్ ఏజ్జల రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### నరేగా పిడి శ్రీనివాస్ ప్రసాద్




**చంద్రగిరి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన చంద్రగిరి మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించిన శ్రీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనుల పైన సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ విధులతో నీటి సంరక్షణ పనులు చేపట్టి, ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలు నివారించాలన్నారు. మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 915పనులకు గాను 888 పనులు చేసినట్లు ఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించింది. ఉపాధి హామీ పనులకు 8 కోట్ల,17 లక్షల 876 ఖర్చు చేసినట్లు బహిరంగ సభలో వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు ఎస్ఆర్పి రవి ఆధ్వర్యంలో డిఆర్పీలు, విఎస్ఏ లు గ్రామాలలో పర్యటించి సేకరించిన వివరాలను నివేదికలుగా తయారు చేసి సభకు వివరించారు. గంగుడుపల్లి, మామండూరు, పులిత్తివారిపల్లి, అగరాల తదితర కొన్ని గ్రామాలలో క్షేత్ర సహాయకులు అవినీతి పాల్పడ్డట్టు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. ఇందులో అగరాల పంచాయతీలో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించడానికి ఏపీడి చిన్న రెడ్డప్పను ఆదేశించారు. ఉపాధి హామీ తనిఖీలు సోషల్ ఆడిట్ బృందం ఏడు వేల రూపాయలు మాత్రమే రికవరీ చూపించింది. మిగిలిన పంచాయతీలలో జరిగిన చిన్నచిన్న అక్రమాలకు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ క్షేత్ర సహాయకులను మందలింపులతో సరిపెట్టారు. ఈ బహిరంగ సభలో యంపిడిఓ శేఖర్, డివిఓ శివయ్య, ఏపిడి చినరెడ్డటప్ప, యస్ ఆర్‌పి రవి, ఏవివి గణేష్ కుమార్, ఏపీవో జ్యోతి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.



మండలంలోని పాపాయపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి కొలుపుల మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సాయి రెడ్డి, చందర్ రెడ్డి ,ప్రసాద్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరమిరెడ్డి, శేశిరెడ్డి, సైదయ్య, కావూరి దరియా,మౌలాలి, జాన్ పీరా తదితరులు పాల్గొన్నారు.

– బెల్లంకొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):



నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని రిషి బ్రైట్ కిడ్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు మౌస్మి, లక్ష్మణ్, చౌరవతో సహ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల చేత విజ్ఞానమేల నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పోషకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యావంతులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ అయిన జి.విశాల్ తెలియజేయడం జరిగింది.

– నారాయణపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):




ఎస్సీ ఎస్టీ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గోల్నాక డివిజన్ లోని కృష్ణానగర్ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. హిమాయత్ నగర్ మండలం తహసిల్దార్ సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, కాచిగూడ ఎస్ఐ నరేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

– అంబర్ పేట ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):

## ఎంబీబీఎస్‌లో... గోల్డ్ మెడల్ సాధించిన టీనా కెర్లిన్ హేలోనెన్




**గోకవరం, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన టీనా కెర్లిన్ హేలోనెన్ కోనసీమ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. తల్లిదండ్రులు జూహాని హలొనెన్, సుహాసిని హలోనెన్, గోకవరంలోని పలువురు ప్రముఖులు టీనా కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టినా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తాతయ్య నానమ్మలు జీవరత్నం, కేర్లిన్ లు తన తల్లిదండ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి, వారిని ఆదర్శంగా తీసుకుని తను కూడా పేదలకు వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ఎంబీబీఎస్ లో చేరడం జరిగిందని. తన కష్టానికి గోల్డ్ మెడల్ లభించడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. వైద్య విద్యను పూర్తి చేసిన తర్వాత పేదలకు ఉచిత వైద్యాన్ని అందించే దిశగా కృషి చేస్తానన్నారు.

## కీసర గుట్టలో అఖిల భరత వంశీరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం




**కీసర, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** కీసర గుట్టలో అఖిల భరత్ వంశీరాజ్ అన్నదానం ప్రసాదం విజయవంతంగా కొనసాగుతుందని నిర్వాహకులు మల్లేష్ వంశీ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మల్లేష్ వంశీ రాజ్ మాట్లాడుతూ ప్రతి శివరాత్రికి అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కీసర గుట్టకు వచ్చే భక్తులకు ఆకలితో ఉండవద్దని ఎవరు భోజనం సమయంలో ఎప్పుడు వచ్చిన భక్తులకు భోజనం వడ్డించడం జరుగుతుందని అన్నారు. ప్రతి రోజు వందలాది మంది భోజనం స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అఖిల భరత వంశీరాజ్ అన్నదానం ప్రసాదం విజయవంతంగా జాతర సమయంలో కొనసాగుతుందని, ఈ ట్రస్ట్ కు వచ్చే విరాళాలు అన్నదానం కోసం ఖర్చు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## మహాలక్ష్మమ్మ వారి కొలుపుల్లో ఎమ్మెల్యే పూజలు

**బెల్లంకొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మండలంలోని పాపాయపాలెం గ్రామంలో జరుగుతున్న మహాలక్ష్మమ్మ అమ్మవారి కొలుపుల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వారి వెంట రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి పి ఎస్ కే మస్తాన్ షరీఫ్ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి మండల నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, వెంకటరామిరెడ్డి గుడిసె కొండయ్య బ్రాహ్మణపల్లి హుస్సేన్ తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్ద పీట

### రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిరా?నాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైనారిటీ మత పెద్దలు పాల్గొన్నారు.

## మోత్కూర్ టైలర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

### ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు



**మోత్కూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా రవీందర్ విలియమ్స్ హొవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జండా ఆవిష్కరించారు. అనంతరం మోత్కూర్ టైలర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా జిల్లా రవీందర్, గౌరవ అధ్యక్షులుగా జిల్లా వేణు,ప్రధాన కార్యదర్శిగా దండ సత్యం, ఉపాధ్యక్షులుగా పోచం కనకసేన, కోశాధికారిగా ఎడ్ల చంద్రయ్య, సహాయ కార్యదర్శిగా నిలిగొండ నర్సయ్య లను యూనియన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా మోత్కూరు టైలర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు జిల్లా రవీందర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ ని కనిపెట్టిన విలియం హొవే జన్మదిన సందర్భంగా టైలర్స్ డే ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.టైలరింగ్ వృత్తిని నమ్ముకొని సాగే ప్రతి ఒక్కరి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదయ్య, దునుక అంజయ్య, పుల్కరపు రాజయ్య, బిరుదు శ్రీను, రచ్చ ఈశ్వరయ్య, నిలిగొండ అశోక్, మహేశ్వరం హనుమంతు, పోల్కం శేషయ్య,జెనిగల నర్సింహా, దునుక సుదర్శన్, మేడిగ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్డిఓ తనిఖీలు



**మోత్కూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం,సివిల్ సప్లై గోదాంను భువనగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో భూమి రికార్డుల నిర్వహణ, పటాలు,పట్టాదారు పాసుపుస్తకాలు,ఫైల పరిస్థితి,ప్రజలకు అందుతున్న సేవలు మొదలైన అంశాలను పరిశీలించారు. అధికారులు,సిబ్బందితో మాట్లాడి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అభ్యంతరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఫైల్ క్లియర్ చేయడంలో జాప్యం లేకుండా చూడాలని, ప్రజలకు సులభతర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం సివిల్ సప్లై గోదాంను సందర్శించి, గోదాంలో ఉంచిన బియ్యం నిలువలు, సరఫరా,నాణ్యత, భద్రతా ప్రమాణాలు, తూకాల పరిశీలన,సరైన రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న నిల్వలపై విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అక్రమాలు జరిగినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆదివాసీలను ముంచే పోలవరం కట్టవద్దు

- ఒడిస్సాలో పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భారీ నిరసన సభ
- మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో లైవ్‌లో వామపక్ష నేతలు ముఖాముఖి




**చింతూరు, ఫిబ్రవరి28 (నిఘా న్యూస్):** ఆదివాసీలను నిండా ముంచే అక్రమ పోలవరం ప్రాజెక్టును నిర్మించవద్దని సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేస్తూ అడవి తల్లిని నమ్ముకొని ఉన్న ఊరుని దూరం చేస్తున్న ప్రాజెక్టు తమకు వద్దంటూ ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా మోటు తాలూకా కేంద్రంలో క్రీడా మైదానంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ వేలాదిమంది నిరసనకారులతో విజయవంతమైనది. తొలుత శబరి పవిత్ర జలాలను గిరిజన స్త్రీలు కుండలతో మోసుకొని వచ్చి రెండు కిలోమీటర్లు దూరంలో ఏర్పాటుచేసిన సభ వేదిక వద్ద ప్రాజెక్టు వ్యతిరేక నిరసన సభ వద్ద జలాభిషేకం చేసి సభ ప్రారంభించారు. తెలంగాణ జానపద నృత్య కళాకారులు డప్పు వాయిద్యాలతో పోలవరం నిరసన గేయాలను ఆలపించారు. గిరిజన సాంప్రదాయ డోలు కొమ్ము నృత్యాలతో నిరసన సభకు విచ్చేసిన నాయకులకు స్వాగతం పలికారు. నిరసన సభను ఉద్దేశించి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రదీప్ మాంజి, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే కే సి టి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ మోటు తాలూకాలోని 12 గ్రామ పంచాయతీలలో తాతల కాలం నుండి భూములను నమ్ముకొని అడవి తల్లిని ఆసరాగా చేసుకొని జీవిస్తున్న అడవి బిడ్డలైన ఆదివాసీలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో మునిగిపోతున్నారని నేటికీ వారికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి భరోసా కల్పించక పోవడం బాధాకరమన్నారు. పక్కనే 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొరుగు రాష్ట్రం ఆంధ్రాలో ప్యాకేజీ పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి ప్యాకేజీ నిధులను తీసుకువస్తుందని పునరావాస కార్యక్రమం కూడా ముమ్మరంగా కొనసాగుతుందని తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలో ఆంధ్ర సరిహద్దున ఉన్న మోటు తాలూకా పరిధిలోని ఆదివాసి గ్రామాలు ప్రతి సంవత్సరం వరదలకు ముంపునకు గురై వారి పంటలు ఆస్తులు నష్టపోతున్నారని వారిని పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఉన్నత న్యాయస్థానాలు కూడా పరిహారం ప్యాకేజీ అందించిన తర్వాతే ప్రాజెక్టు కట్టాలని ఖరాఖండిగా తీర్పు చెప్పినా కానీ దానికి విరుద్ధంగా ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఆదివాసీలను నట్టేట ముంచుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం తెలంగాణ ఖమ్మం జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆదివాసి రాష్ట్ర నాయకులు చందా లింగయ్య నేరుగా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో మాట్లాడుతూ ఆదివాసీలు నమ్ముకున్న అడవి తల్లి నీ దూరం చేసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కనుమరుగు చేసే కట్టడం పోలవరం అని గిరిజనులకు న్యాయం చేయాలని దీనిపై అనేక సమరశీల పోరాటాలు కూడా గతంలో చేయడం జరిగినది అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల ఉనికిని కాపాడే చర్యలు చేపట్టాలని లేకుంటే ఆదివాసీ లంతా ఏకమై తిరుగుబాటుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలుపుతూ తాము చేసే పోరాటానికి తమ మద్దతు కావాలని నవీన్ పట్నాయక్ ను కోరారు. నాయకుల న్యాయమైన డిమాండ్లకు నవీన్ పట్నాయక్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం అధికారంలో లేక పోయినా కానీ ప్రతిపక్షంగా శాసనసభలో ఆదివాసీలకు జరిగే అన్యాయంపై ఖచ్చితంగా ప్రశ్నిస్తామని ఆదివాసీలకు పోలవరం ప్రాజెక్టు వలన కలిగే ముప్పును ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి కేంద్రానికి నివేదిక పంపిస్తామని ఆదివాసీలు చేసే న్యాయమైన పోరాటానికి తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. గతంలో కూడా తమ అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి పోలవరం ముంపు విషయంలో వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అన్నారు. ప్రాజెక్టు ప్రభావంతో ముంపుకు గురయ్యే ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేసే వరకు తాను అవిశ్రాంతంగా పోరాటం చేస్తానని గిరిజన హక్కులు కాపాడేందుకు తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు. అనంతరం పలువురు మాజీ మంత్రులు మాట్లాడుతూ పోలవరం విషయం కేవలం రాష్ట్రానికి కాదని, కేంద్ర ప్రభుత్వానికి కూడా బాధ్యత ఉందని బహుళార్ధక ప్రాజెక్టు కట్టడం దేశానికి మంచిదైన ముంపుకు గురయ్యే నిర్వాసిత కుటుంబాలకు నష్టం వాటిల్లకుండా పరిహారం చెల్లించాలని నష్టాన్ని అంచనా వేసి అధికారులను ముంపు ప్రదేశాలకు తక్షణమే పంపి సర్వేలు నిర్వహించి నివేదికలకు ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ తరహాలో పరిహారం, పునరావాసం కల్పించాలని ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తో లైవ్ లో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మనోజ్ మడకామి, మాజీ మంత్రి పద్మిని ధ్యాన్, మాజీ మంత్రి రవి నారాయణ, కోరాపుట్ పీసీసీ అధ్యక్షులు ఈశ్వర పాణిగ్రహి, ఆమ్ ఆద్మీ మల్కనగిరి అధ్యక్షులు రమేష్ చంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు మొన్న ఖాన్, మాజీ ఎంపీ ప్రతి మాజీ, గ్రామ పెద్దలు ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వనరులు చూపని ఏపీ బడ్జెట్

- మూడు లక్షల22 వేల కోట్ల పైచిలుకు బడ్జెట్ అంచనాలు
- ఏపీ బడ్జెట్ లో పరనిందలు బాబుపై పొగడ్తలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్



**కడప, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర బడ్జెట్లో గత ప్రభుత్వంపై పరనిందలు, చంద్రబాబు నాయుడుపై పొగడ్తలు మినహా ఏమీ లేవని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు పెట్టిన 2025-26 బడ్జెట్ అంకెల గారడిగా ఉందన్నారు. లోటు బడ్జెట్, క్యాపిటల్ బడ్జెట్ కు ఆదాయ వనరులు ఎక్కడి నుంచి వస్తాయో స్పష్టంగా బడ్జెట్లో కనపరచకుండానే మూడు లక్షల 22 వేల 359 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ను గొప్పగా ప్రవేశపెట్టారని, లోటు బడ్జెట్ గా79 వేల 926 కోట్లుగా తెలిపారని, ఇది ఇంకా ఎక్కువే ఉండడానికి అవకాశం ఉందన్నారు. ఈ లోటును ఎలా పూడుస్తారో ఆదాయ వనరుల వివరాలు చెప్పలేదని తెలిపారు. ఇంటి పన్నులు, విద్యుత్ పన్నులు, హరియర్స్ పేరుతో సామాన్య ప్రజలపై నూటికి, నూరు శాతం అదనంగా వేశారని, కానీ బడ్జెట్లో విద్యుత్ చార్జీలు పన్నులు తగ్గిస్తున్నట్లు అబద్ధాలు చెప్పారని, బడ్జెట్ పరిశీలించిన వారికి ఎవరికైనా తెలుస్తుంది అన్నారు. ఇది టాక్స్ పేయర్స్ కు తల భారం బడ్జెట్ గా చూడాలన్నారు.

## టీఎస్ సీఎస్ ఆసుపత్రిని సందర్శించిన టిఐఎఫ్ ప్రతినిధులు



**హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తలసేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్(టిఐఎఫ్) ప్రత్యేక ప్రతినిధి బృందం నగరంలోని తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ (టిఎస్‌సిఎస్) ప్రత్యేక యూనిట్ అయిన కమలా హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ తలసేమియా అండ్ సికిల్ సెల్ పేషెంట్స్(కెహెచ్ఆర్‌సిటిఎస్‌సిఎస్)ని సందర్శించినట్లు టీ.ఎస్.సీ.ఎస్ హాస్పిటల్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీ.ఎస్.సీ.ఎస్ ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద, ఉత్తమమైన హాస్పిటల్ గా గుర్తింపు పొందిందన్నారు. తలసేమియా రోగుల సంరక్షణలో అచంచలమైన అంకితభావంతో అవసరమైన వారికి 100 శాతం ఉచిత సేవలను అందిస్తోందన్నారు. ఇటలీ, గ్రీస్‌లో ఉన్న తలస్సేమియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ నుండి ప్రముఖ వ్యక్తులచే క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత ఈ గుర్తింపు టీఎఫ్ఐచే ధృవీకరించ బడిందన్నారు. గ్రీస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ సైప్రస్ మెడికల్ స్కూల్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన ఆంటోనియో పిగా, డా.డిమిట్రియోస్ ఫార్మాకిస్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం హాస్పిటల్ ను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు. ఈ పర్యటనలో ప్రెసిడెంట్ డా.చంద్రకాంత్ అగర్వాల్, సిఇఓ, సెక్రటరీ డా.సుమన్ జైన్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు... ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ జట్లు



**కర్నూలు ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్)** తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలో నిర్వహించబోయే నాల్గవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ జట్లు కర్నూలు నుంచి శుక్రవారం బయలుదేరాయి. సౌత్ జోన్ పోటీలలో సబ్ జూనియర్ , జూనియర్ సీనియర్ విభాగాలలో ఆంధ్రప్రదేశ్ జట్లు పాల్గొంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశు రాముడు తెలిపారు.చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని, పోటీలలో క్రీడా ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు మహమ్మద్ యూసఫ్ భాష, న్యాయ నిర్ణేతలు మురళి, దేవేంద్ర ,వ్యాయామ ఉపాధ్యాయులు మల్లికార్జున, హర్ష , సత్య ,సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

### ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి



**బెల్లంకొండ, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మార్చి1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల ఉమాధేవి తెలిపారు.ఈ పరీక్షలకు చీఫ్ సూపర్నెంట్ గా స్థానిక జూనియర్ కళాశాల నుండి కె.కవిత, జేయల్ ఇన్ హిందీ. డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా కె.రమేష్ బాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల గురజాల తెలుగు అధ్యాపకులు పరీక్షా విధులు చేపట్టారు. ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలకు స్థానిక బెల్లంకొండ విద్యార్థులతో పాటు, కెజిబివి రాజుపాలెం, కెజిబివి బెల్లంకొండ విద్యార్థులు హాజరౌతారు. ప్రథమ సంవత్సర 144 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం125 విద్యార్థులు పరీక్షకు విద్యార్థులందరూ సీసీ కెమారాల పర్యవేక్షణలో హాజరౌతారని రేపటినుండి కళాశాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులందరూ కూడా తగిన సమయమునకు పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి తెలియజేశారు.

## అంతర్ రాష్ట్ర కుస్తీ పోటీల విజేతగా కర్ణాటక వాసి



**తాండూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామంలోని మహాదేవ లింగేశ్వర దేవాలయ ఆవరణలో కాగ్నా నది ఇసుక దిబ్బలలో మహాశివరాత్రి పర్వదినం జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం నుండి, మహారాష్ట్ర, వికారాబాద్ జిల్లా పరిధిలోనుండి మొత్తం 200 మంది యువకులు ఈ కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కుస్తీ పోటీలు కొనసాగాయి. బషీరాబాద్ మండల తహసీల్దార్ వై. వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ శంకర్, వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలను తిలకించారు. ఉత్కంఠ భరితంగా కుస్తీ పోటీలు సాగాయి. పోటా పోటీగా జరిగిన కుస్తీల్లో కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లాకు చెందిన పూజారి సిద్దు ప్రథమ విజేతగా నిలిచారు. మహారాష్ట్రకు చెందిన సంతోష్ పాటిల్ ద్వితీయ విజేతగా నిలిచారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తహసీల్దార్ వై. వెంకటేష్, ఎస్ఐ శంకర్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రథమ విజేతకు, ద్వితీయ విజేతకు వెండి కడియాలు అందజేశారు. ఈ సందర్భంగా వారిని శుభాకాంక్షలు తెలుపుతు అభినందించారు. విజేతలకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి, మునీందర్ రెడ్డి, వీరారెడ్డి, నరేందర్ రెడ్డి, తదితర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు సహకరించండి

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తిరుపతి నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అందరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శుక్రవారం తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దుకాణాల యజమానులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా జీవనానికి హానికలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేందుకు నగరంలోని ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరంలో ర్యాలీలు నిర్వహిస్తామని, ప్రచారం కల్పించనున్నమని తెలిపారు. అలాగే అన్ని దుకాణాల వారు ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ బ్యాగుల ఇవ్వడం, పేపర్ కవర్లు వాడడం, మాంసాహార దుకాణాల వారు టిఫిన్ బాక్సులు వినియోగించడం వంటివి చేయడం వలన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నగరంలో ప్లాస్టిక్ వినియోగానికి కృషి చేసినా తిరుపతి చుట్టుపక్కల నుండి ఎక్కువగా వస్తున్నాయని పలువురు తెలిపారని అన్నారు. కలెక్టర్ తో చర్చించి తిరుపతి చుట్టుపక్కల కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డి.ఈ.లు రాజు, మహేష్, మధు, రమణ, లలిత, రెవెన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్టోరల్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## బొల్లారంలో భవాని పోలీ క్లినిక్ సీజ్

### ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న నఖిలీ ఫ్యామిలీ ఫిజిషియన్




**శామీర్‌పేట ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం (సిఈఎ) ఉల్లంఘనలపై చర్యల్లో భాగంగా, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సీ.ఉమా గౌరి, డా"వినోద్, రిసాలా బజార్ లోని భవాని పోలీ క్లినిక్‌ను సీజ్ చేశారు. ఈ క్లినిక్ అనేక సంవత్సరాలుగా అనుమతులు లేకుండా నడుస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ నమోదును చేయించుకోక పోవడంతో, ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించబడింది. అధికారిక తనిఖీ సందర్భంగా, నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, 4 ఇన్ఫ్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్యచర్యలు చేపడుతున్నట్లు బయటపడింది. ఇది ఆయన విద్యార్హతలకు, చట్టబద్ధమైన పరిధిలో లేదు. భవాని క్లినిక్ అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులచే నడపబడుతుందనే ఫిర్యాదు ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, క్లినిక్ సిఈఎ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపథిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్లు తేలింది. చట్టపరమైన పరిణామాలను బహిరంగంగానే అవగాహన ఉన్నప్పటికీ, నిర్వాహకులు ఇంకా అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో, భవాని క్లినిక్‌ను అధికారికంగా సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అధికారి డా.సీ.ఉమా గౌరి పాల్గొన్నారు.




## కోళ్లను పాతి పెట్టేందుకు కూలీల కరువు

### నామ మాత్రపు తనిఖీలు చేసిన అధికారులు



**వలిగొండ, ఫిబ్రవరి 28(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో వెంకటాపురం, ముద్దాపురం గోపరాజుపల్లి పలు గ్రామాలలోని కోళ్ల ఫారాలలో వేల సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లు తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన కోళ్లను గుంతలో పాతి పెట్టడానికి కూడా కూలీలు దొరకని పరిస్థితి నెలకొంది కావున నష్టపోయిన కోళ్ల ఫారాల షెడ్డు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లక్షా ఐదు వేలకు... లింగేశ్వర స్వామి కలశం వేలం పాట



**తాండూరు, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** తాండూరు ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్) బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామ జాతర మహోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని, చివరి రోజు వరకు ప్రత్యేక పూజలు అందుకుని మహాదేవ లింగేశ్వర స్వామి వేలాది భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలో ఉంచిన కలశం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన ఆర్తి వేలంపాటలో పాల్గొని లక్షా, ఐదు వేలకు కలశం దక్కించుకున్నారు. జాతర ఉత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చూసుకున్నారు.

## ఎల్ బి కళాశాల ముందు అసిస్టెంట్ ప్రొఫెసర్ ధర్నా

### కళాశాల ప్రిన్సిపల్ నిధుల దుర్వినియోగం పై ఆరోపణలు

### ఎమ్మెల్సీ అభ్యర్థులను టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరితే నోటీసులు




వరంగల్, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): ఎల్‌బి కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసాద్ వేధింపులకు గురి చేస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తపరిచారు. ఎల్‌బి కళాశాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గాలి హర్షవర్ధన్ రెడ్డిని టీచర్ సమస్యలపై ప్రశ్నించినందుకు కళాశాల యాజమాన్యం వేధిస్తున్నారని మహిళా నిరసన. ఎమ్మెల్సీ అభ్యర్థులను వారి ప్రచారంలో భాగంగా టీచర్ సమస్యలను తీర్చాలని అడిగినందుకు కళాశాల నోటీసులు ఇవ్వగా తీసుకోక పోవడంతో కళాశాల నుండి వెళ్లిపోవాలని ప్రిన్సిపాల్ హుకుం. ఏడు సంవత్సరాలుగా ఫిలాసఫీ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న రాధ ఎల్ బి కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల పేరిట ప్రిన్సిపల్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని పలు అభియోగాలను మోపారు. కళాశాలలో ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రిన్సిపల్ కి భయపడి ఎవరూ చెప్పుకోవట్లేదని తెలిపిన మహిళ ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సొసైటీ క్రింద నడుస్తున్న కళాశాలలో ప్రిన్సిపల్ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నాడని మహిళా టీచర్ ఆరోపించారు. కళాశాలలో జరుగుతున్న అన్యాయాలపై ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సొసైటీ దృష్టి సారించాలని మహిళ విజ్ఞప్తి చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com